01ATP02F.qxd:01ATP02F.qxd 03/07/26 10:58 PM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 03 జూలై 2026 పేజీలు : 04

-ఏవో, ఏఈవోలు అందరూ వివిధ ప్రాంతాలకు బదిలీ
-మూడు నెలలుగా పూర్తిగా నిలిచిపోయిన టెస్టింగులు
-అలనా పాలనాలేని దాదాపు రూ.కోటి విలువచేసే భవనం
-జిల్లాలో మరో మూడు అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ల పరిస్థితి ఇదే

అగ్రి టెస్టింగ్ ల్యాబ్ మూతపడినట్లేనా..?!

ఉరవకొండలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోగల మూతబడిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్, తలపులకు తాళంవేసి ఉన్న దృశ్యం

ఉరవకొండ, జూలై 2 ప్రభాతవార్త

భూసారం, విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల నాణ్యతా పరీక్షలు నిర్వహించి రైతులకు ఎప్పటికప్పుడు నివేదికలు అందించి వ్యవసాయంలో నష్టాలు తగ్గించడానికి నిర్దేశించిన అగ్రి టెస్టింగ్ ల్యాబులు జిల్లాలో ఒక్కొక్కటిగా మూతబడుతున్నాయి. గత వైఎస్ ్సార్‌సీపీ ప్రభుత్వంలో వీటిని డాక్టర్ వైఎస్ ్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబుల పేరుతో ప్రారంభించగా రైతులకు విశేష సేవలందించాయి. అయితే ఇటీవలి కాలంలో ల్యాబుల్లో పనిచేసే సిబ్బంది అందరినీ ఒక్కొక్కరు చొప్పున వివిధ ప్రాంతాలకు బదిలీ చేస్తుండటంతో మూతబడిపోతున్నాయి. దీంతో రైతులు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల బారినపడి నష్టపోయి వేలు, లక్షలాది రూపాయల పెట్టుబడులతోపాటు దిగుబడులను కోల్పోవాల్సి వస్తోంది. ఉరవకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోగల అగ్రి టెస్టింగ్ ల్యాబ్ గత 3 నెలలుగా మూతబడిపోగా జిల్లాలోని గుత్తి, తాడిపత్రి, నార్పలలోని అగ్రి టెస్టింగ్ ల్యాబుల పరిస్థితి కూడా అంతేనని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే...గత వైఎస్ ్సార్‌సీపీ ప్రభుత్వంలో అనంతపురం జిల్లాలో ఉరవకొండతోపాటు గుత్తి, తాడిపత్రి, నార్పల, కళ్యాణదుర్గం, రాయదుర్గంలో అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లను ఒక్కొక్కటి 60 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు కాగా అందులో మరో 30 లక్షల రూపాయల చొప్పున సామాగ్రి, పరీక్షల పరికరాలను సమకూర్చారు. ప్రతి అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌కు ఒక ఏవోతోపాటు వ్యవసాయశాఖ నుంచి ఇద్దరు, పశుసంవర్ధకశాఖ నుంచి మరో ఇద్దరు టెక్నికల్ సిబ్బందిని నియమించారు. ల్యాబులకు రైతులు తీసుకొచ్చిన మట్టి నమూనాలు, విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను పరీక్షలు చేసి వాటి నాణ్యతపై ఎప్పటికప్పుడు నివేదికలు అందిస్తూ వచ్చారు. అయితే ఇటీవలి కాలంలో ల్యాబుల్లో పనిచేసే సిబ్బందిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడంలో అవి పూర్తిగా మూతబడిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఉరవకొండ వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణంలోగల అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లో పనిచేస్తున్న ఏవో షేకన్న సాధారణ బదిలీల్లో భాగంగా దాదాపు ఏడాది క్రితం రాయదుర్గంకు బదిలీ అయ్యారు. నాటి నుండి మండల వ్యవసాయాధికారి రామకృష్ణుడు ల్యాబ్ ఇంచార్జ్ ఏవో బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు. పరీక్షలు చేసే బాధ్యతల్లో ఉన్న ఇద్దరు ఏఈవోల్లో రామన్న విడపనకల్లుకు, ప్రియాంక వజ్రకరూరుకు దాదాపు మూడు నెలల క్రితం బదిలీ కావడంతో ల్యాబ్ పూర్తిగా మూతబడిపోయింది. ఉరవకొండ ల్యాబ్‌తో పాటు జిల్లాలోని గుత్తి, తాడిపత్రి, నార్పల ల్యాబ్‌లు సైతం మూతబడిపోగా కేవలం కళ్యాణదుర్గం, రాయదుర్గం ల్యాబుల్లో మాత్రమే ప్రస్తుతం నామమాత్రంగా నాణ్యత పరీక్షలు జరుగుతున్నట్లు సమాచారం. ఉరవకొండ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ నిర్మానుషమైన మార్కెట్ యార్డు చివర్లో ఉండటం చేత అందులోని విలువైన వస్తువులకు కూడా రక్షణ లేకుండా పోతోంది. ల్యాబ్ ఒకసారి తాళాలు తెరిచి ఉండటం, మరొక సారి చూస్తే తాళం వేసి ఉండి కనిపిస్తుండగా ఇక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతునా ్నయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లకు పూర్తిస్థాయిలో సాంకేతిక సిబ్బందిని నియమించి వినియోగంలోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.

ప్రతి రైతు సేంద్రియ సహజ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలి

బహుళ పంటల సాగు రైతులకు నిరంతర ఆదాయం : బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ఎనీటైంమనీ మోడల్ ను పరిశీలిస్తున్న మంత్రి సవిత

ఎద్దుల విత్తన గొర్రుతో విత్తనం విత్తుతున్న మంత్రి సవిత

పెనుకొండ జూలై 2 ప్రభాతవార్త

ప్రతి రైతు సేంద్రియ సహజ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలనీ బహుళ పంటల సాగు రైతులకు నిరంతరం ఆదాయం అందించడంతోపాటు వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తెలిపారు. గురువారం మండలంలోని కొండంపల్లిలో తన సొంత వ్యవసాయ క్షేత్రంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి వ్యవసాయ క్షేత్రంలో రైతు హనుమంతు నాయక్ 20 సెంట్ల విస్తీర్ణంలో సాగుచేసిన ఎనీటైంమనీ (ఏటీఎం)మోడల్ సహజ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి,ఒకే స్థలంలో 11 రకాల పంటలను సాగు చేస్తున్న విధానాన్ని అభినందించారు.ఈతరహా బహుళ పంటల సాగు రైతులకు నిరంతర ఆదాయం అందించడంతో పాటు వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తుందని తెలిపారు.ప్రతి రైతు సేంద్రీయ సహజ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అనంతరం విత్తనాలను పొలంలోఎద్దుల గొర్రుద్వారా మంత్రి స్వయంగా విత్తడం జరిగింది. సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ప్రకృతి వ్యవసాయంలో పిఎండిఎస్ పద్ధతి ద్వారా రాంపురం పంచాయతీ పరిధిలో 22 ఎకరాలో సాగు చేస్తున్నారని,ఈపద్ధతి గురించి డిపిఎం లక్ష్మానాయక్ క్షుణ్ణంగా వివరించారు.ఈ విధంగా సాగుచేయడానికి రైతులందరూ ముందుకు రావాలని కోరారు.ఎల్ నినో ప్రభావం కారణంగా రైతులందరూ తమ పొలాల్లో పిఎండిఎస్ పద్ధతిలో పంటలు సాగుచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు,రూరల్ కన్వీనర్ ప్రసాద్, పెనుకొండ డివిజన్ ఏడిఏ కృష్ణమీనన్, మండల వ్యవసాయ అధికారిణి కే.సి.చందన, తహసిల్దార్ స్వాతి, ఎంపీడీవో ఉమాదేవి, హెచ్ ఓ రాంప్రసాద్,ఎస్ ఓ ఓబులేసు, ఏపీఎం రవిచంద్ర రాజు, ఏఈఓ అశోక్ కుమార్, ఏపీసీఎంఎఫ్ ఎం టి సాకప్ప, వ్యవసాయ శాఖ సిబ్బంది,వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, ఆర్ ఎస్ కె సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో ఏ రైతుకూ అన్యాయం జరగదు

- రైతుల అభిప్రాయం మేరకే సోలార్ భూముల సేకరణ - తప్పుడు ప్రచారాలను నమ్మవద్దండి : మీడియా సమావేశంలో కందికుంట

కదిరి, జూలై 2 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గంలోని నంబుల పూలకుంట మండలంలో సోలార్ ప్రాజెక్టులో రైతుల అభిప్రాయాల మేరకు భూములు సేకరిస్తున్నామని, కూటమి ప్రభుత్వంలో ఏ రైతుకు అన్యాయం జరగదని స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఆయన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..సోలార్ ప్లాంట్‌కై భూమి పూజ చేస్తే వైసిపి నాయకులు అపద్దాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. వైసిపి హయాంలోనే 2023లో ఎన్‌పికుంట మండలం మరికొమ్మ దిన్నెలో 1012 ఎకరాల భూ సేకరణ చేసే విధంగా జీఓ ఇచ్చారని అందులో 600 ఎకరాలు సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు భూమి పూజ చేస్తే వీటిపై తప్పుడు ప్రచారాలు చేస్తూ రాజకీయాలు చేస్తున్నారన్నారు. సోలార్ పవర్‌ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన యాక్సెస్ ఎనర్జీ కంపెనీ వారు ఆ ప్రాంతంలో చేపట్టిన సర్వే అనంతరం భూమి ఎగుడు దిగుడుగా ఉందని ప్లాంట్ పెట్టేందుకు నిరాకరించారన్నారు. మరో కంపెనీ అదే భూముల్లో ప్లాంట్ పెట్టేందుకు ముందుకువచ్చారన్నారు. కొందరు రాజకీయాలు చేయాలన్న దురుద్దేశంతో సమస్యలు సృష్టిస్తున్నారన్నారు. ప్రభుత్వం లీజుకు తీసుకుంటున్న భూములకు, ఎకరాకు 31,000 ప్రతి ఏడాది కంపెనీ ఇస్తుందని, ఇప్పటికే 160 ఎకరాల భూములను లీజుకు ఇచ్చేందుకు రైతులు ముందుకొచ్చారన్నారు. ఇతర భూములు కలిగిన రైతులతో రెవెన్యూ అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

కొత్త డీడీకి సమస్యల స్వాగతం..!

- నేడు సోషల్ వెల్ఫేర్ కొత్త డీడీ బాధ్యతలు స్వీకరణ - సమస్యలపై కొత్త డీడీ దృష్టి సారించినా?

అనంతపురం న్యూటౌన్, జూలై 2 ప్రభాతవార్త

సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రాజేశ్వరమ్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరిస్తున్నారు. ఈ నూతన డీడీకి పలు సమస్యలకు స్వాగతం పలుకుతున్నాయి. అనంతపురం జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ పోస్టులు గత ఎడాదిగా ఖాళీగా ఉంది. అప్పటినుండి ఇతర వెల్ఫేర్ అధికారులు ఇంచార్జ్ డీడీలు పనిచేస్తున్నారు. ప్రస్తుతము కూడా గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఇన్చార్జి డీడీగా కొనసాగుతున్నారు. దీనిపైన ఇటీవల వార్త దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితం అయ్యాయి. ఇందుకు ప్రభుత్వం స్పందించి పల్నాడు జిల్లా సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారిగా పనిచేస్తున్న రాజేశ్వరమ్మకు డీడీ గా పదో న్నతి కల్పించి అనంతపురం జిల్లాకు బదిలీ చేశారు. నూతన డీడీ శుక్రవారం ఉదయం 10 గంటలకు బాధ్యతలు స్వీకరించానున్నారు.

డీడీకి సమస్యలు స్వాగతం

గత ఏడాదిగా సోషల్ వెల్ఫేర్ కు రెగ్యులర్ డీడీ లేకపోవడంతో జిల్లాలో సోషల్ వెల్ఫేర్ పాలన గాడి తప్పింది. జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదు. ఇద్దరు లేదా ముగ్గురు మినహా మిగిలిన ఉద్యోగులందరూ ఉదయం 10:30 గంటల తర్వాత వచ్చి, కొంతసేపటి తర్వాత టీ, కాఫీ తాగడానికి బయటికి వెళ్లి తిరిగి 15 లేదా 20 నిమిషాలు కు వస్తున్నారు. కొంతసేపు తర్వాత భోజనానికి ఇంటికి వెళ్తున్నారు. ప్రభుత్వ నింబధన ప్రకారంగా మధ్యాహ్నం ఒంటిగంట నుండి 1:45 గంటల వరకు మధ్యాహ్నం భోజనం విరామం. కానీ ఇక్కడ పని చేసే ఉద్యోగులు మాత్రం భోజనానికి ఒంటిగంట సమయంలో ఇంటికి వెళ్లి తిరిగి మూడు గంటల తర్వాత కార్యాలయానికి వస్తున్నారు. అప్పుడు కూడా కొద్దిసేపు ఉండి తమ డ్యూటీ టైం అయిపోయిందని 5 గంటలకే ఇంటికి వెళ్ళిపోతున్నారు. ఇదంతా కార్యాలయంలో ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డు కూడా అవుతుంది. సీసీ కెమెరాలు పుటేజ్ కు ఎక్కువ రోజులు నిల్వ సమయం లేకపోవడాన్ని ఉద్యోగులు గమనించి ఇష్టరాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. ఉన్న ఉద్యోగుల్లో కూడా సఖ్యత లేకపోవడం, ఒకరిపై ఒకరు ఈర్ష ద్వేషాలు పెంచుకోవడం, ఒకరిపై ఒకరు అనవసర, అసత్య ప్రచారాలు, ఫిర్యాదులు చేసుకుంటున్నారు. ఇటీవల ఇన్చార్జి డీడీగా పనిచేసిన బీసీ వెల్ఫేర్ డీడీ ఉద్యోగులకు నోటీసులు జారీ చేసింది. అలాగే పలుమార్లు మందలించారు. అయినా కూడా మార్పు రాలేదు. ప్రస్తుత ఇన్చార్జి డీడీ కూడా ఉద్యోగుల ప్రవర్తనపై విసుగ చెందారు. ఉన్నవారిలో నలుగురు మాత్రమే పనిచేస్తున్నారని, మిగిలిన ఉద్యోగులు పని చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని బట్టి చూస్తే అక్కడ ఉద్యోగులు ఏ విధంగా విధులు నిర్వర్తిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఎవరైనా జిల్లాకు కొత్తగా డీడీ వస్తే కొందరు ఉద్యోగులు ఆ కొత్త డీడీతో చనువుగా ఉంటూ ఇతర ఉద్యోగులపై లేనిపోని విషయాలు చెబుతూ ఇతర ఉద్యోగులు డీడీని

కలవకుండా చేయడం వలన కొత్తగా వచ్చిన డీడీలు వాస్తవాలు తెలుసుకోలేకపోతున్నారు. అంతేకాకుండా ఎవరికి కేటాయించిన వారి సెక్షన్ పనులు వారే చేయకుండా ఇతర ఉద్యోగులు చేస్తూ డీడీల దగ్గర మెప్పు పొందుతూ ఇతర ఉద్యోగులను డీడీ దగ్గర మలకన చేస్తున్నారు. ఉద్యోగులు అంతా కుటుంబ సభ్యులు మాదిరిగా కలిసిమెలిసిగా పని చేసుకోవాల్సిన వాతావరణం ఉండాలి. కానీ ఇక్కడ అలాంటి వాతావరణం లేదు.

పర్యవేక్షణ లేక తగ్గిన ఉత్తీర్ణత

గత ఏడాదిగా రెగ్యులర్ డీడీ లేకపోవడం, గత కొన్ని నెలలుగా ఉరవకొండ, గుత్తి డివిజన్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉండడం, కొందరు వార్డెన్లు స్థానికంగా నివాసం లేకుండా జిల్లా, డివిజన్ కేంద్రాల్లో నివాసం ఉంటున్నారు. ఉదయం 6 నుండి 9 వరకు, తిరిగి మధ్యాహ్నం ఒకటి నుండి రెండు గంటల వరకు, తిరిగి సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు విధులు నిర్వర్తించాల్సిన వార్డెన్లలో కొందరు హాస్టల్స్ కు వెళ్లకుండా వర్కర్లతో హాస్టల్స్ నడుపుతున్నారని విద్యార్థి సంఘాలతో పాటు కుల సంఘాల నాయకులు కూడా ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ట్యూటర్లు ఉండాల్సిన సంఖ్య కంటే తక్కువ ఉండటం, సరిగ్గా అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన గత విద్యా సంవత్సరం (202425) తో పోలిస్తే ఈ విద్యా సంవత్సరం (2025 26) లో ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం తగ్గింది. తాజాగా నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైంది. వార్డెన్లు తమ విధులకు కచ్చితంగా హాజరు అవుతున్నారా? లేదా? అని, మెనూ అమలు చేస్తున్నారా? లేదా? అని అని అధికారులు కూడా సరిగ్గా పర్యవేక్షణ చేయడం లేదు. అంతేకాకుండా కొందరు వర్కర్లు వారు డ్యూటీలకు వెళ్లకుండా వారి స్థానంలో మరొకరితో డ్యూటీ చేస్తూ జీతం తీసుకుంటున్నారు. ఇలా అనేక సమస్యలు కొత్త డీడీకి స్వాగతం పలుకుతున్నాయి. ఈ సమస్యలపై కొత్త డీడీ దృష్టి సారించి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

నా హత్యకు కుట్రపన్నారు

- టిప్పర్ రూపంలో ప్రమాదంగా చూపాలనుకున్నారు
- జగన్, జనం నా వెంట ఉన్నంత వరకు మీ బెదిరింపులకు భయపడను

అనంతపురం సిటీ, జూలై 2 ప్రభాతవార్త

నారాలోకేష్ ప్రోద్భలంతో ఎమ్మెల్యేలు పరిటాల సునీత, సురేంద్రబాబులు నా హత్యకు కుట్ర పన్నారని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. జిల్లా వైసిపి కార్యలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. శింగనమల సమీపంలో బుధవారం రాత్రి తన వాహనాన్ని టిప్పర్‌తో ఢీ కొట్టే ప్రయత్నం జరిగిందని, ప్రమాద వశాత్తు జరిగిన ప్రయత్నం కాదని, కుట్ర పూరితంగానే నా వాహనాన్ని ఢీ కొట్టి నన్ను చంపాలని ప్రయత్నించారని ఆయన ఆరోపించారు. వాస్తవారినికి నారాలోకేష్ జిల్లాకు వస్తున్న ప్రతిసారి నాపై కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. గతంలో జిల్లా పర్యటనకు వచ్చిన సమయంలో కూడా కుట్ర పన్ని సంబంధం లేని కేసులు నా సోదరుడు రాజశేఖర్‌రెడ్డిని హత్య కేసులో నిందితుని చేసి జైలుకు పంపారన్నారు. ఇదే రీతిలోనే మంగళవారం జిల్లాలో నారాలోకేష్ పర్యటించిన సందర్భంలో పరిటాల సునీత, సురేంద్ర బాబుతో కుట్ర పన్ని నా హత్యకు పతకరచన చేశారన్నారు. అందులో భాగంగానే తన వాహనాన్ని గుద్దాలని చూసిన టిప్పర్ కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు చెందిన ఎస్ఆర్ కన్‌ష్ట్రక్షన్స్‌కు చెందిన వాహనం అన్నారు కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై, వారి అవినీతిపై పోరాడుతుంటే జీర్ణించుకోలేక తనను అడ్డు తొలగిస్తే ప్రశ్నించే గొంతును మూగ బోయించ వచ్చునని కుట్ర పన్నారన్నారు. అదే విధంగా ఎన్నో ఏళ్లుగా తనకున్న భద్రతను సైతం తొలగించడం వెనుక నన్ను అడ్డు తొలగించుకునే ముందస్తు ప్రయత్నంలోని భాగమే అన్నారు. వీటన్నింటిపై వైసిపి అధికారంలోకి రాగానే సిబిఐ విచారణ జరిపిస్తామని ఆయన స్పష్టం చేశారు. అదే విధంగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, జనం తన వెంట ఉన్నంత వరకు బెదిరింపులకు భయపడబోనని కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నిస్తునే ఉంటానని ఆయన స్పష్టం చేశారు. విలేకర్ల సమావేశంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

వైసిపి బలోపేతంలో సోషల్ మీడియా ఎంతో కీలకం

- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

జిల్లా అధ్యక్షులు అనంతను సన్మానిస్తున్న సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి సుధీర్ కుమార్

అనంతపురం సిటీ, జూలై 2 ప్రభాతవార్త

వైసిపి బలోపేతంలో సోషల్ మీడియా ఎంతో కీలకమని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కోకిల సుధీర్ కుమార్, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. తన నియామకానికి సహకరించినందుకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా సోషల్ మీడియా వేదిక ద్వారా తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన జాయింట్ సెక్రెటరీగా నియమితులైన సుధీర్‌కుమార్ మాట్లాడుతూ.. ఐటి వింగ్ బలోపేతం క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేసి మరోమారు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం ఉద్యోగుల పక్షాన ఎప్పటికీ ఉంటుందన్న ఎమ్మెల్యే సునీత

అనంతపురం , జూలై 2, ప్రభాతవార్త బ్యూరో

పాత పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్) వర్తింపజేస్తూ ఇటీవల ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులు ముఖ్యంగా పోలీస్ శాఖ నుంచి అనంతపురం సత్యసాయి జిల్లాలకు చెందిన 80 మంది పోలీస్ కానిస్టేబుల్స్ ఎమ్మెల్యే పరిటాల సునీతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పాతపెన్షన్ కు అర్హులైనప్పటికీ కాంట్రిబ్యూటరీ పెన్షన్ కే (సీపీఎస్) పరిమితమైన 10,715 మంది ఉద్యోగులకు కూటమి సర్కారు పాత పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్) వర్తింపజేస్తూ ఇటీవల నిర్ణయం తీసుకుంది. సుమారు రెండు దశాబ్దాల పాటు ఉద్యోగులు ఇందుకోసం అనేక పోరాటాలు చేశారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. తాజాగా ప్రభుత్వం ఓపీఎస్ అమలు చేస్తూ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిశారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారంతో ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. నాడు ఉద్యోగాలు ఇచ్చింది... పాత పెన్షన్ ఇచ్చి భరోసా కల్పించింది చంద్రబాబేనని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం, భవిష్యత్, భద్రత, న్యాయమైన డిమాండ్ల పరిష్కారం దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎప్పటికీ ఉద్యోగుల పక్షాన నిలబడుతుందని ఎమ్మెల్యే సునీత అన్నారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ... అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తోందన్నారు. ఉద్యోగులు తమకి ఎప్పటికీ మొదటి ప్రాధాన్యతగానే ఉంటారని ఆమె స్పష్టం చేశారు....

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి సన్మానం

2003 నోటిఫికేషన్‌కు ముందు నియమితులైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలుపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ప్రభుత్వ ఉద్యోగుల కృతజ్ఞతలు

ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం : జూలై 2(ప్రభాతవార్త బ్యూరో)

2003 నోటిఫికేషన్‌కు ముందు ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరిన ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బందికి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు చేయాలని రాష్ట్ర శాసనసభలో గట్టిగా స్వరం వినిపించిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డిని ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రభుత్వ ఉద్యోగులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతపురంలోని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి వెళ్లిన ప్రభుత్వ ఉద్యోగుల ప్రతినిధులు ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిని పుష్పగుచ్ఛాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఉద్యోగుల ప్రతినిధులు మాట్లాడుతూ, 2003 నోటిఫికేషన్‌కు ముందు నియమితులైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలనే తమ న్యాయమైన డిమాండ్‌ను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రివర్గ సభ్యులకు కూడా తమ ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రభుత్వ ఉద్యోగులు ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిని ఘనంగా సన్మానించి శాలువాలు కప్పి సత్కరించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఇదే విధంగా తమకు అండగా నిలవాలని వారు కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత..!

ఎస్ఐఆర్ ను వేగవంతం చేయాలి

స్వర్ణాంధ్ర 2047 రాష్ట్ర స్థాయి సదస్సులో వర్చువల్‌గా పాల్గొన్న జిల్లా కలెక్టర్

బలవంతంగాకాకుండా అందరి అంగీకారంతోనే అభివృద్ధి పనులు

గ్రామీణ కుటుంబానికి హామీ జి రామ్ జి పథకం.. ఎమ్మెల్యే రాజు

4 >>

02ATP27.qxd:02ATP27.qxd 03/07/26 10:16 PM Page 1

కాపుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేద్దాం

సూర్య చంద్రలను సన్మానిస్తున్న కాపునాడు నాయకులు

హిందూపురం టౌన్ జూలై 02 ప్రభాతవార్త

కాపుల అభివృద్ధే లక్ష్యంగా కాపునాడు నాయకులు పనిచేయాలని కాపునాడు జిల్లా అధ్యక్షుడు ఇటికింటి మహేష్ అన్నారు. కాపునాడు హిందూపురం పట్టణ కమిటీ సభ్యులుగా నియమితులైన మార్కెట్ సూర్యనారాయణ, మార్కెట్ చంద్రశేఖర్ లను బుధవారం కాపునాడు నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాపునాడు జిల్లా అధ్యక్షుడు ఇటికింటి మహేష్ మాట్లాడుతూ కాపునాడు బలోపేతం కోసం నూతన సభ్యులు చిత్తశుద్ధితో పనిచేయాలని, సమాజహితమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సంఘం అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాపునాడు హిందూపురం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్సార్ మహేష్, కాపునాడు హిందూపురం పట్టణ అధ్యక్షుడు బలిజ విశ్వనాథ్, లేపాక్షి మండల అధ్యక్షుడు కుమార్, జనసేన నాయకులు గవ్వల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ కమిటీ మెంబర్ కు సన్మానం

అబ్దుల్ అబూను సన్మానిస్తున్న జనసేన నాయకులు

హిందూపురం టౌన్ జూలై 02 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కన్స్యూమర్ అఫైర్స్, ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీలో సభ్యునిగా అబ్దుల్ అబూను నియమించిన సందర్భంగా హిందూపురం జనసేన పార్టీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ పార్టీ పట్ల అబ్దుల్ చూపిస్తున్న అంకితభావం, నిబద్ధతను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఈ బాధ్యతను కట్టబెట్టడం అభినందనీయమని కొనియాడారు. రాష్ట్ర స్థాయి వంటి కీలకమైన కమిటీలో సభ్యునిగా అబ్దుల్ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో, ముఖ్యంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత కోసం కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ ఆకుల ఉమేష్, జనసేన అధికార ప్రతినిధి నిమ్మకాయల రాము, ఎస్సార్ మహేష్, బలిజ విశ్వనాథ్, సూరి తదితరులు పాల్గొన్నారు.

పేదరికంపై పోరాటమే వికసిత్ భారత్ జీరాంజీ'లక్ష్యం

ఉపాధి-అభివృద్ధితో పేదరికానికి చెక్

శెట్టూరు, జూలై 02 ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు అబ్దుల్ రజాక్

పేదరిక నిర్మూలనతో పాటు గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే వికసిత్ భారత్ జీరాంజీ" కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం లోని సమావేశ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో జిలాని భాష, తాసిల్దార్ ఈశ్వరమ్మ, వైస్ ఎంపీపీ చెవుల క్రిష్టప్ప ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పేదరిక నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాల పెంపు, మౌలిక వసతుల కల్పన, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల జీవన ప్రమాణాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు కుటుంబాల ఆదాయ వనరులను పెంచే దిశగా చర్యలు చేపడుతున్నామని వివరించారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తికి చేరినప్పుడే నిజమైన వికసిత్ భారత్ సాధ్యమవుతుందని అన్నారు. ఎంపీడీవో జిలాని భాష మాట్లాడుతూ.... ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. తాసిల్దార్ ఈశ్వరమ్మ మాట్లాడుతూ ...పేదరికంపై పోరాటంలో ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఉపాధి హామీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేయాలి

కరపత్రాలను విడుదల చేస్తున్న ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు

కంబదూరు, జూలై 2, ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణంలో ఈ నెల 6న నిర్వహించనున్న మాదిగల ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేయాలని ఏపీ ఎంఆర్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు.గురువారం కంబదూరు మండల కేంద్రంలో ఏపీ ఎంఆర్పీఎస్ కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షుడు ములకనూరు డాబా రమేష్ ఆధ్వర్యంలో ర్యాలీకి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళ్యాణదుర్గం పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి టీ సర్కిల్ మీదుగా అంబేద్కర్ స్థూపం వరకు ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీకి దళితులు, మాదిగ సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించడం, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడం, ష్యూరిటీ లేకుండా బ్యాంకు లింకేజీ లేని రుణాలు అందించడం, విద్యా హక్కు చట్టం ప్రకారం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు పీజీ వరకు ఉచిత విద్య కల్పించడం వంటి డిమాండ్ల సాధన కోసం ఈ ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కంబదూరు ఏపీ ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు కిరణ్, ఉపాధ్యక్షుడు గణేష్,దాసంపల్లి రవి, మారుతి,నాగేంద్ర, కురాకులపల్లి ముత్యాలప్ప, చెన్నంపల్లి ముత్యాలు, దిలీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనమే అధిక దిగుబడులకు పునాది

గోళ్ళ, కొత్తూరులో టీసీజీఎస్1694 వేరుశనగ విత్తనాల పంపిణీ

శాస్త్రీయ సాగుతో రైతులు అధిక ఆదాయం సాధించాలి

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బోయ లక్ష్మీదేవి రమేష్

రైతులకు టీసీజీఎస్1694 రకం వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బోయ లక్ష్మీదేవి రమేష్.

కళ్యాణదుర్గం, జూలై 2 ప్రభాతవార్త:

వ్యవసాయంలో అధిక దిగుబడులు, మెరుగైన నాణ్యత, స్థిరమైన ఆదాయానికి నాణ్యమైన విత్తనాలే ప్రధాన ఆధారమని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బోయ లక్ష్మీదేవి రమేష్ అన్నారు. జాతీయ నూనెగింజల మిషన్ (ఎన్ఎంఈఓఎస్) 2026-27 పథకం కింద గురువారం గోళ్ళ, కొత్తూరు గ్రామాల్లో ఎంపికైన రైతులకు టీసీజీఎస్1694 రకం వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నాణ్యమైన ధ్రువీకరించిన విత్తనాలను వినియోగించడం ద్వారా మొలక శాతం మెరుగుపడటంతో పాటు పంట ఆరోగ్యంగా పెరిగి అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. నాణ్యమైన విత్తనాల ఎంపిక రైతు విజయానికి తొలి అడుగని పేర్కొన్నారు. రైతులు ఉత్పత్తి చేసిన నాణ్యమైన వేరుశనగ విత్తనాలకు మార్కెట్ భరోసా కల్పించేందుకు కూడేరు మండల స్వశక్తి రైతు మిత్ర గ్రూపు (ఎఫ్‌పీఓ) ఆధ్వర్యంలో బైబ్యాక్ విధానం అమలు చేస్తున్నట్లు ఆమె వివరించారు. రైతులు ఉత్పత్తి చేసిన విత్తనాన్ని తిరిగి కొనుగోలు చేయడం వల్ల మార్కెటింగ్ సమస్యలు తగ్గడంతో పాటు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలు, సాంకేతిక సలహాలు, వ్యవసాయ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపడితే వ్యయాన్ని తగ్గించడంతో పాటు అధిక దిగుబడులు, మెరుగైన లాభాలు పొందవచ్చని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు, గోళ్ళ రాము, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు

మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన సింగిల్ విండో అధ్యక్షులు

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం జూలై 02 ప్రభాతవార్త

మండలంలోని సంతే కొండాపురం గ్రామం లో మండల పరిషత్ ప్రథమిక పాఠశాల లో ఓబులేసు స్థానిక నాయకులతో కలిసి స్థానిక పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను, రుచిని సింగిల్ విండో ప్రెసిడెంట్ అంకె ఓబులేష్ స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా వారికి సూచిస్తు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహార పదార్థాలను సన్న బియ్యం అన్నం, పప్పు, కోడిగుడ్డు, సాంబారు విద్యార్థులకు అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రత వంటగది, పాత్రలు, మరియు వంట చేసే పరిసర ప్రాంతాలు తనిఖీ చేశారు. భోజనం నాణ్యతపై స్వయంగా విద్యార్థులతో మాట్లాడి,తెలుసు కోవడ జరిగింది .ఈ కార్యక్రమం లో గ్రామ కమిటీ అధ్యక్షులు మఠం చంద్రశేఖర్, యూనిట్ ఇంచార్జ్ ఎర్ర స్వామి, హోయ్ కట్ చైర్మన్ శ్రీరాములు, చనమల్ల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

ఎస్సీ కాలనీ పాఠశాల అంటే ఇంత చిన్న చూపా?

- ఐదేళ్లగా ఒకే ఒక మాస్టారు - ఇలాగైతే ఎలా చేరాలి ప్రభుత్వ పాఠశాలలో - ఇద్దరు ఎంఈఓలు ఏంచేస్తున్నట్లు - ప్రజలు ప్రశ్నిస్తున్నారు

ధర్నా నిర్వహిస్తున్న ఎస్సీ కాలనీ ప్రజలు

కణేకల్, జూలై 02 ప్రభాతవార్త

కణేకల్ మండలం సంజయ్ నగర్ కాలనీలోని మండ ల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అదనపు ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేస్తూ గురువారం పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీ వాసులు మరియు విద్యా కమిటీ సభ్యులు పాఠశాల ఎదుట భారీ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులు ఉన్నారని, అయితే గత సంవత్సరం కాలంగా ఈ ఐదు తరగతులకు కలిపి కేవలం ఒక్కరే ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే ఉపాధ్యాయుడు ఐదు తరగతుల పిల్లలకు పాఠాలు బోధించడంతో పాటు, పాఠశాల పరిపాలనా పనులు, మధ్యాహ్న భోజన పర్యవేక్షణ వంటి బాధ్యత లు చూసుకోవడం వల్ల పిల్లలకు సరైన విద్యాబోధన అందడం లేదని మండి పడ్డారు. కాలనీలో నివసిస్తున్న వారంతా నిరుపేదలు, ఎస్సీ వర్గానికి చెందిన వారని, ప్రైవేట్ పాఠశాలలకు పంపించే స్తోమత లేక పిల్లల భవిష్యత్తు పూర్తిగా ఈ ప్రభుత్వ పాఠశాలపైనే ఆధారపడి ఉందని తెలిపారు. అధికారు లకు ఎన్నిసార్లు విన్నవించినా హామీలకే పరిమితమయ్యారని ఆరోపించా రు.10 రోజుల్లో ఉపాధ్యాయుడిని పంపిస్తాం: ఎంఈఓ హామీధర్నా విషయం తెలుసుకున్న మండల విద్యాధికారి ఘటన స్థలానికి చేరుకుని నిరసనకా రులతో మాట్లాడారు. సమస్య తీవ్రతను గుర్తించిన ఆయన, రాబోయే 10 రోజుల్లోగా ఖచ్చితంగా మరొక ఉపాధ్యాయుడిని పాఠశాలకు పంపిస్తామని కాలనీ వాసులకు స్పష్టమైన హామీ ఇచ్చారు. అధికారుల నుంచి స్పష్టమైన భరోసా లభించడంతో కాలనీ వాసులు ధర్నాను విరమించి, ఎంఈఓ కి వినతి పత్రం సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమంలో సంజయ్ నగర్ విజన్ టీం సభ్యులు దయానిధి, తమ్మరాజ్,ఎర్రిస్వామి, రాము,తిప్పేష్, యన్నప్ప,నాగేంద్ర,తిమ్మప్ప,శివన్న, బాబు, రాజకుమార్, సురేష్ మరియు పెద్ద సంఖ్యలో కాలనీ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభు జ్యోతి కి ప్రశంసలు వెల్లువ

గిన్నీస్ వరల్డ్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన ప్రభు జ్యోతి

గుమ్మఘట్ట జూలై 2 ప్రభాత వార్త

అగస్టీన్ దండంగి చేతుల మీదుగా గిన్నీస్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్ అందుకుంటున్న ప్రభు జ్యోతి

మండల పరిధిలోని గలగల ప్రైమరీ స్కూల్ నందు ఉపాధ్యాయురాలు గా పని చేస్తున్న ప్రభు జ్యోతి వరల్డ్ స్థాయిలో ప్రతిభ కనబరిచింది వివరాలు.....హాల్లెల్ మ్యూజిక్ స్కూల్ గిన్నీస్ వరల్డ్ రికార్డ్ సాధించిన

అరుదైన వ్యాధితో బాధపడుతున్న బాలుడి చికిత్సకు మంత్రి భరోసా..!

సీఎంఆర్ఎఫ్ సాయం అందేలా చర్యలు తీసుకుంటానన్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జూలై 2 ప్రభాతవార్త

బాలుడిని ఆప్యాయంగా ఎత్తుకొని ముద్దాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ పట్టణానికి అరుదైన "ప్రైమరీ హీమోఫాగోసైటిక్ లింఫోహిస్టియోసైటోసిస్" (హెచ్ ఎల్ హెచ్) అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్న 6 నెలల వయసుగల కుమ్మర లోకేష్ అనే చిన్నారి శస్త్ర చికిత్సకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ భరోసా ఇచ్చారు. కుమ్మర హనుమంతు కుమారుడైన చిన్నారి కుమ్మర లోకేష్ ను తీసుకొని బాలుడి తల్లిదండ్రులు మండల పరిధిలోని పెద్దకౌకుంట్ల గ్రామంలో గురువారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్ ను కలిసి తమ ఆవేదనను వివరించారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న మంత్రి ఆ పనిబిడ్డను ప్రేమగా ఎత్తుకుని ఆప్యాయంగా ముద్దాడారు. తల్లిదండ్రుల కళ్లలోని బాధను గమనించిన మంత్రి వారికి ధైర్యం చెబుతూ మీ బిడ్డకు అవసరమైన చికిత్స అందేలా నేను అండగా ఉంటాను.. మీరు ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. చిన్నారి చికిత్సకు దాదాపు 15 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలుసుకున్న మంత్రి వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అవసరమైన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.సింధు హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడిన మంత్రి: ఈ క్రమంలోనే మంత్రి పయ్యావుల కేశవ్ హైదరాబాద్‌లోని సింధు హాస్పిటల్ యాజమాన్యంతో ఫోన్‌లో మాట్లాడి చిన్నారి లోకేష్‌కు ఎలాంటి ఆలస్యం లేకుండా అత్యుత్తమ వైద్యం అందించాలని కోరారు. ప్రభుత్వం తరఫున చికిత్సకు అవసరమైన నిధులు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆసుపత్రికి అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. పసిబిడ్డకు పునర్జన్మ ఇవ్వడానికి దాతలు, సేవా సంస్థలు కూడా ముందుకు వచ్చి తమ వంతు సహాయం అందించాలని మంత్రి పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. ఒక పసిబిడ్డ చిరునవ్వును కాపాడాలనే సంకల్పంతో మంత్రి చూపిన చొరవ చిన్నారి కుటుంబంలో ఆశను, ఆనందాన్ని నింపింది.

ఏఐ సాంకేతిక నైపుణ్యం ఎంతో అవసరం

- బెస్ట్ యూనివర్సిటీలో...ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై కార్యక్రమం

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

గోరంట్ల, జూలై 2 ప్రభాతవార్త

బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ, బెంగళూరుకు చెందిన ఎంపాక్ట్‌ఫుల్ మైండ్స్ సహకారంతో "మెరుగైన బోధన,అభ్యసన కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాధనాల సమర్థవంతమైన వినియోగం" అనే అంశంపై గురు వారం గోరంట్ల మండలంలోని బెస్ట్ యూనివర్సిటీలో ఒకరోజు అధ్యాపక అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పలువురు మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో తరగతి గది బోధన, కంటెంట్ సృష్టి, పరిశోధన ఉత్పాదకత, విద్యార్థుల భాగస్వామ్యాన్ని మెరుగుపరచడానికి అధ్యాపకులకు అత్యాధునిక ఏఐ నైపుణ్యాలను అందించడమే ఈ కార్యక్రమం యొక్క లక్ష్యమన్నారు. ఉన్నత విద్యలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతపై ఎంపాక్ట్‌ఫుల్ మైండ్స్ వ్యవస్థాపకుడు మాట్లాడుతూ అధ్యాపకులు బోధించే, మూల్యాంకనం చేసే, మార్గనిర్దేశం చేసే మరియు పరిశోధన చేసే విధానాలను ఏఐ మారుస్తోందని, అందువల్ల ప్రతి అధ్యాపకుడు ఏఐ ఆధారిత సాంకేతికతలలో నైపుణ్యం సాధించడం అత్యవసరమన్నారు. ఎంపాక్ట్‌ఫుల్ మైండ్స్ కార్పొరేట్ ట్రైనర్ సమీక్ష, వనరుల వ్యక్తిగా ఏఐ టూల్స్ నిపుణుడు, ప్రాంప్ట్ ఇంజనీరింగ్ స్పెషలిస్ట్ అమిత్ ఉత్రేజ్‌ను పరిచయం చేశారు. సాంకేతిక సెషన్‌లను అందిస్తూ అమిత్ ఉత్రేజ్ బోధన, పాఠ్య ప్రణాళిక, కంటెంట్ సృష్టి, అసెస్‌మెంట్ రూపకల్పన, ప్రజెంటేషన్ అభివృద్ధి, పరిశోధన సహాయం మరియు అకడమిక్ ఉత్పాదకత కోసం ఉపయోగించే విస్తృత శ్రేణి ఏఐ సాధనాలపై అత్యంత ఇంటరాక్టివ్ హ్యాండ్స్ ఆన్ శిక్షణను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాంప్ట్ ఇంజనీరింగ్‌పై ప్రధానంగా దృష్టి సారించి దీనిలో ఏఐ ప్లాట్‌ఫారమ్‌ల నుండి కచ్చితమైన, అర్థవంతమైన మరియు అధికనాణ్యత ప్రతిస్పందనలను పొందడానికి సమర్థవంతమైన ప్రాంప్ట్‌లను ఎలా రూపొందించాలో పాల్గొన్నవారు తెలుసుకున్నారు. అధ్యాపక బృందం ప్రత్యక్ష ప్రదర్శనలు మరియు ఆచరణాత్మక వ్యాయామాలలో చురుకుగా పాల్గొని, బోధనా సామర్థ్యాన్ని మరియు అభ్యసన ఫలితాలను మెరుగుపరచడానికి ఏఐ సాధనాలను వర్తింపజేయడంలో ప్రత్యక్ష అనుభవాన్ని పొందారు. ఈ సందర్భంగా బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ ఛైర్మన్ భరత్‌లాల్ మీనా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్య యొక్క భవిష్యత్తును పునర్నిర్వచిస్తోందన్నారు. తమ అధ్యాపకులకు ఏఐ నైపుణ్యాలను అందించడం అనేది అకడమిక్ శ్రేష్ఠత, ఆవిష్కరణ మరియు విద్యార్థుల విజయంలో ఒక వ్యూహాత్మక పెట్టుబడి. బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ అధ్యాపకులకు మరియు విద్యార్థులకు ప్రపంచవ్యాప్త అభ్యాస అవకాశాలను అందించడానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. నాణ్యమైన విద్యకు అధ్యాపకుల నిరంతర అభివృద్ధి మూలస్తంభమని, ఇలాంటి కార్యక్రమాలు తరగతి గదుల్లో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, వినూత్న బోధనా పద్ధతులను పెంపొందిస్తూనే, అధ్యాపకులు నూతన సాంకేతికతలను సమర్థవంతంగా స్వీకరించేలా చేస్తాయని బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ రూప వాసుదేవన్ తెలియచేశారు. బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ నాగజ్యోతి కోరపెళ్ల, నిర్వాహక బృందంతో పాటు పాల్గొన్నవారిని అభినందిస్తూ, విద్యా రంగంలో ఏఐ విజయవంతమైన అమలు అనేది సాధికారత కలిగిన అధ్యాపకులపై ఆధారపడి ఉంటుందని, ఈ ఎఫ్‌డిపి తమ అధ్యాపకులకు ఆచరణాత్మక ఏఐ నైపుణ్యాలను అందించిందని, ఇవి బోధన, పరిశోధన మరియు విద్యార్థుల అభ్యాస అనుభవాలను గణనీయంగా మెరుగుపరుస్తాయన్నారు. తమ అధ్యాపకులను భవిష్యత్తుకు సిద్ధంగా ఉంచడానికి, విశ్వవిద్యాలయం ఇటువంటి పరిశ్రమఆధారిత కార్యక్రమాలను నిర్వహించడం కొనసాగిస్తోందన్నారు. అనంతరం యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.ఇమ్మాన్యుయేల్ వందన సమర్పణ చేశారు. శిక్షణ యొక్క ఆచరణాత్మక స్వభావం పట్ల మరియు ఏఐ ఆధారిత బోధనా పద్ధతులపై పొందిన విలువైన అంతర్దృష్టుల పట్ల పాల్గొన్నవారు తమ ప్రశంసలను వ్యక్తం చేశారు. తద్వారా ఉన్నత విద్యలో ఆవిష్కరణ, డిజిటల్ పరివర్తన మరియు శ్రేష్ఠతను ప్రోత్సహించడంలో బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ యొక్క నిబద్ధతను వారు పునరుద్ఘాటించారు.

వికసిత్ భారత్-జీ రామ్ జీ ద్వారా కూలీలకు 125 రోజులు పని

-మోపిడి గ్రామంలో జరిగిన ప్రారంభోత్సవంలో జెడ్పీ సీఈవో విజయలక్ష్మి -కార్యక్రమానికి హాజరైన గుత్తి క్లస్టర్ ఏపీడీ ఆయెషా, ఎంపీడీవో రవిప్రసాద్

ఉరవకొండ, జూలై 2 ప్రభాతవార్త

వికసిత్ భారత్-జీ రామ్ జీ పనులను ప్రారంభిస్తున్న జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఏపీడీ ఆయెషా

కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన వికసిత్ భారత్-జీ రామ్ జీ చట్టం ద్వారా కూలీలకు 125 రోజులు పని లభిస్తుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి విజయ లక్ష్మి అన్నారు. మండల పరిధిలోని మోపిడి గ్రామంలో గురువారం జరిగిన కొత్త చట్టం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె గుత్తి క్లస్టర్ ఏపీడీ ఆయెషా, ఎంపీడీవో రవిప్రసాద్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో విజయలక్ష్మి మాట్లాడుతూ చేసిన పనికి కూలీలకు 15 రోజుల్లోపే వేతనాలు చెల్లింపులు జరుగుతాయన్నారు. శక్తివంతమైన నిరుద్యోగ భృతి, నిర్ణీత సమయంలో చెల్లింపులు, ఆలస్యానికి పరిహారం అందించడం జరుగుతుందన్నారు. గ్రామసభల ద్వారా వికసిత గ్రామ పంచాయతీ ప్రణాళిక, అన్ని పథకాలను అనుసంధానం చేసి సాంకేతిక పరిజ్ఞానంతో మరింత శక్తివంతం చేయడం జరుగుతోందన్నారు. నీటి భద్రత కొరకు నీటి సంబంధిత పనులు, దృఢమైన గ్రామీణ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం, స్థిరమైన ఆదాయాల కొరకు జీవనోపాధి మౌలిక సదుపాయాలు, వాతావరణ స్థితి స్థాపకత, విపత్తు సంసిద్ధత లాంటివి అమలులోకి వస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుజాత, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మోపిడి గోవిందు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

కూలీలతో జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, గుత్తి క్లస్టర్ ఏపీడీ ఆయెషా, ఎంపీడీవో రవిప్రసాద్ తదితరులు

'సర్' ఈఎఫ్ ఫారాల డిజిటలైజేషన్ పారదర్శకంగా నిర్వహించాలి

-ఈఆర్‌వోను కోరిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు -బీఎల్‌వోను సహకరించాలన్న ఈఆర్‌వో వి.మల్లికార్జునరెడ్డి -55,409 ఈఎఫ్ డిజిటలైజేషన్ పూర్తి అయిందన్న ఈఆర్‌వో

నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి వి.మల్లికార్జునరెడ్డి అధ్యక్షతన జరిగిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం దృశ్యం

ఉరవకొండ, జూలై 2 ప్రభాతవార్త

'సర్-2026' ఇంటింటి సర్వే, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పారదర్శకంగా నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ, సీపీఐ, సీపీఎం పార్టీల ప్రతినిధులు కోరారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం ఉరవకొండ-149 అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి.మల్లికార్జునరెడ్డి అధ్యక్షతన సర్-2026 కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ విషయమై నియోజకవర్గస్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఈఆర్‌వో వి.మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ పూరించిన ఎన్యుమరేషన్ ఫారాలు వెనక్కు తీసుకొని బీఎల్‌వోల యాప్‌లో అప్‌లోడ్ చేయించడం జరుగుతోందని ఇందుకు బీఎల్‌ఏలు సహకరించాలని కోరారు. ఎన్యుమరేషన్ ఫారాలు పూరించడానికి ఉద్యోగులు ఓటర్లకు సహకారం అందించాలని కోరారు. పంపిణీ చేసిన ప్రతి ఈఎఫ్ ఫారాలను వెనక్కు తీసుకొని వాటిని డిజిటలైజేషన్ చేయాలని అప్పుడే ఓటర్లుగా నమోదు అవుతారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రతినిధి ఏ.సి.ఎర్రిస్వామి మాట్లాడుతూ డెత్, డూప్లికేట్ ఓటర్లను తొలగించాలని, ఈఎఫ్ ఫారాలను బీఎల్‌వోల యాప్‌లో డిజిటలైజేష్ బీఎల్‌ఏల సమక్షంలో నిర్వహించాలని కోరారు. టీడీపీ ప్రతినిధి మోపిడి గోవిందు మాట్

03ATP02.qxd:03ATP02.qxd 03/07/26 11:02 PM Page 1

రూ.1.75 కోట్లతో హిందూ స్మశానవాటికలో అభివృద్ధి పనులు

- దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తున్న మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి

- జిల్లాలోనే ఆధునిక హంగులతో రూపు దిద్దుకుంటున్న తాడిపత్రి హిందూ స్మశానవాటిక

కైలాస మోక్ష దామంలో ఏర్పాటు చేసిన కాలభైరవ విగ్రహం, ఆకట్టుకుంటున్న పెయింటింగ్ చిత్రాలు

తాడిపత్రిఅర్బన్, జూలై 2 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద వున్న కైలాస మోక్ష దామం (హిందూ స్మశానవాటిక) ఆధునిక హంగులతో రూపుదిద్దుకుంటోంది. మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి హిందూ స్మశాన వాటికపై ప్రత్యేక దృష్టి సారించి స్మశాన వాటికలో సిసి రోడ్లు ఏర్పాటు చేయించి మొక్కలు నాటించారు. దాదాపు 1.75 కోట్ల రూపాయలతో హిందూ స్మశాన వాటికలో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. తాడిపత్రిలో దాదాపు 40 వేల గృహాలు ఉన్నాయి. హిందూ స్మశాన వాటికలో ఉన్న సమాధులన్నీ కూల్చివేసి అందులో ఉన్న హస్తికలను కాశీకి తీసుకువెళ్లి గంగా నదిలో కలిపారు. తాడిపత్రిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆయన కుమారుడు ఎమ్మెల్యే జె.సి అశ్వత్‌రెడ్డి హిందూ స్మశాన వాటికపై కూడా దృష్టి సారించారు. రోజురోజుకు పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని మృతి చెందిన వారిని ఒక పద్ధతి ప్రకారం స్మశాన వాటికలో పూడ్చడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని మృతదేహాలను కాల్చేందుకు ప్రత్యేక యంత్రాలను ఏర్పాటు చేస్తున్నారు. మృతదేహాలను కాల్చిన తరువాత వచ్చే బూడిదను భద్రపరచడానికి లాకర్లను ఏర్పాటు చేశారు. స్మశానంలో కూడా ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా చర్యలు చేపడుతున్నారు. మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి చేపడుతున్న కార్యక్రమాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సర్ ప్రక్రియను పరిశీలించిన అధికారులు

సర్ ప్రక్రియను పరిశీలిస్తున్న అధికారులు

తాడిపత్రిఅర్బన్, జూలై 2 ప్రభాతవార్త

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్-2026)లో భాగంగా తాడిపత్రి పట్టణ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను గురువారం ఓటర్ నమోదు అధికారి (జిల్లా మేనేజర్, ఏపీ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్, అనంతపురం), సహాయ ఓటర్ నమోదు అధికారి రమేష్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బూత్‌ల వద్ద కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇంటింటి సర్వే, దరఖాస్తుల స్వీకరణ, ఓటర్ల వివరాల ధృవీకరణ, అర్హులైన ప్రతి ఓటరుని జాబితాలో చేర్చడం, అనర్హుల వివరాలను నిబంధనల ప్రకారం తొలగించడం వంటి అంశాలపై అధికారులు పలు సూచనలు, సలహాలు అందించారు. ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి దశను జాగ్రత్తగా నిర్వహించాలని బూత్ స్థాయి సిబ్బందికి సూచించారు. అనంతరం పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న రికార్డులు, దరఖాస్తుల నిర్వహణ, ఇతర ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, జూన్ 2 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన పథకం కింద గృహ నిర్మాణ లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేస్తున్నట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని ఈస్ట్ నర్సాపురం గ్రామంలో సోదనపల్లి గ్రామ స్వర్ణ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ గృహాలు మంజూరు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సభలకు తప్పకుండా ప్రజలు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ విజయ్‌కుమార్, అక్కర్, హౌసింగ్ ఏఈ శశికళ, వర్క్ ఇన్స్‌పెక్టర్ రమేష్, పంచాయితీ కార్యదర్శి, ఇంజినీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, మాజీ సర్పంచు అట్టే రామాంజినేయులు ఏకిల ఆదినారాయణ, ఎస్సీ సెల్ నాయకులు దాల్ వీరనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

సర్‌ను వేగవంతం చేయాలి

సర్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న తహశీల్దారు శేషారెడ్డి

శింగనమల, జూన్ 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని లోలూరు, ఆకులేడు, గుమ్మేళ్లి తరిమెల, ఇరువెందుల, నాయినవారిపల్లి, నిదనవాడ, రాచేపల్లి, సలకం చెరువు, శింగనమల మండల కేంద్రంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం గురువారం తహశీల్దారు శేషారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమయం తక్కువగా ఉన్నందున ఈ నెల 14వ తేదిలోపల సర్ కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు వేగవంతం చేయాలని బిఎల్ఓలకు తెలిపారు. అంతేకాకుండా రాజకీయ పార్టీకలు చెందిన బిఎల్ఎలు కూడా ఈ కార్యక్రమానికి సహకారం అందించాలని, సర్ కార్యక్రమంలో నిర్లక్ష్యం వహిస్తే ఆయన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉపాధిహామీ కూలీలకు మరింత ఆదాయం - ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, జూన్ 2 ప్రభాతవార్త

విబిజిరాంజి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో లైవ్ టెలీక్యాస్ట్ ద్వారా ఎంపిడిఓ భాస్కర్, టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు, రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తిలు తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ్ (విబిజిరాంజి) పథకం ద్వారా గ్రామీణ పేదలకు ఉపాధిహామీ కూలీలకు పని దినాలు 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడం వల్ల కూలీలకు మరింత ఆదాయం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ, మాజీ వైస్ ఎంపిపి సి.వెంకటేష్, కోయగూర పెద్దన్న, బండి పరుశురామ్, డిప్యూటీ ఎంపిడిఓ విజయ్‌భాస్కర్, అక్కర్, ఏపిఓ శ్రీదేవి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఎస్‌సి, ఎస్‌టి, బిసిల రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి

- మంత్రి నారా లోకేష్‌ను కోరిన ఎస్‌సి, ఎస్‌టి గెజిటెడ్ సంక్షేమ సంఘం

పుట్లూరు, జూలై 2 ప్రభాతవార్త

మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఎస్‌సి, ఎస్‌టి, బిసిల రిజర్వేషన్ల బిల్లు అసెంబ్లీ సమావే శాల్లో ప్రవేశ పెట్టాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆల్ ఇండియా ఎస్‌సి, ఎస్‌టి గెజిటెడ్ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.ఎం. రవిశంకర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి నారా లోకేష్‌ను కలిసి సమస్యలపై విన్నవించారు. రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 15(5) అనుగుణంగా ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి చట్టం చేయాలని కోరారు. ఒకవైపు దేశంలో ప్రైవేట్ విద్యా సంస్థలు విపరీతంగా పెరుగుతున్నా వాటిలో ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు ఆర్థికస్థోమత వల్ల చేర్పించలేకపోతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన మంత్రి లోకేష్‌ను కోరారు.

టెన్త్‌లో టాపర్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ

తాడిపత్రిఅర్బన్, జూలై 2 ప్రభాతవార్త

బహుమతులు అందజేస్తున్న దృశ్యం

తాడిపత్రి పట్టణం సంజీవనగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శ్రీనివాసపురంలోని సుధా శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో గురువారం ఏపీ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నగదు ప్రోత్సాహక బహుమతులతో సత్కరించారు. 2025-26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో 544 మార్కులతో ప్రథమ స్థానం పొందిన శ్రీధర్‌కు 5 వేలు, 514 మార్కులతో ద్వితీయ స్థానం పొందిన వంశీకృష్ణకు 3 వేలు, 511 మార్కులతో ద్వితీయ స్థానం పొందిన జి.విష్ణుకు 2 వేల రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అలాగే సుధా శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో 568 మార్కులతో ప్రథమ స్థానం పొందిన షహీద్‌కు 5 వేలు, 541 మార్కులతో ద్వితీయ స్థానం పొందిన సతీష్‌కు 3 వేలు, 540 మార్కులతో తృతీయ స్థానం పొందిన గులాం మొహిద్దిన్‌కు 2 వేల రూపాయల ప్రోత్సాహక నగదు బహుమతులను విద్యార్థులకు సంఘ సభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సత్యప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించడం అభినందనీయ మన్నారు. విద్యార్థులు మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సుధా శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శైలజ, సూర్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఏపీ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు హనుమంతరెడ్డి, వీరారెడ్డి, అశ్వత్థరెడ్డి, సత్యనారాయణ, పుల్లారెడ్డి, వెంకట్రామయ్య, నరసింహులు, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయురాలు మృతి

పుట్లూరు, జూలై 2 ప్రభాతవార్త

ఐశ్వర్య (ఫైల్‌ఫోటో)

పుట్లూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం విషాద ఘటన చోటు చేసుకుంది. ఒకేషనల్ కోర్సు ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న ఐశ్వర్య రోజూలాగే విధులకు హాజరయ్యారు. అయితే ఉదయం ప్రేయర్ జరిగే సమయంలో ఆమె గుండెపోటుకు గురై ఒక్కసారిగా కింద పడిపోవడంతో తోటి ఉపాధ్యాయులు హుటాహుటిన తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఐశ్వర్య అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనతో పాఠశాలలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

కారు బోల్తా

- తృటిలో తప్పిన ప్రమాదం

పుట్లూరు, జూలై 2 ప్రభాతవార్త

పుట్లూరు మండలంలోని శనగల గూడూరు గ్రామసమీపంలో గురువారం కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ప్రేమలక్ష్మి అనే యువతి స్వల్ప గాయాలతో బయట పడింది. వివరాలు ఇలా వున్నాయి. వైఎస్ఆర్ కడప జిల్లా ఆర్ఎస్ కొండాపురం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ప్రేమలక్ష్మి అనే యువతి డ్రైవర్‌తో కలసి తన పని నిమిత్తం తాడిపత్రికి వచ్చి పనులు ముగించుకొని తిరిగి తన స్వగ్రామానికి బయలుదేరింది. కాగా శనగల గూడూరు గ్రామ సమీపంలో కారు అదుపు తప్పి బోల్తా పడడంతో ప్రేమలక్ష్మికి స్వల్ప గాయాలు కాగా డ్రైవర్ సురక్షితంగా బయట పడ్డారు. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా ధ్వంసమైంది. గాయపడిన ప్రేమలక్ష్మిని చికిత్స నిమిత్తం తాడిపత్రిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ సురేంద్రబాబు తెలిపారు.

కారు బోల్తాపడిన దృశ్యం

తహశీల్దారు కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

కదిరి, జూలై 2 ప్రభాతవార్త

కదిరి తహశీల్దారు కార్యాలయాన్ని గురువారం సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను వివిధ విభాగాల పనితీరును ఆయన నిశితంగా పరిశీలించారు. అనంతరం రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ, ఎన్నికల విధులకు సంబంధించిన అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా మ్యూటేషన్ ఫైల్స్, ఐవిఆర్ఎస్, ఫీడ్ బ్యాక్, ఎలక్షన్, ఎస్ఐఆర్ ప్రక్రియలపై జెసి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించేలా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల విధులు, అత్యంత కీలకమైన వని, ఓటర్ల జాబితా, సవరణలో ఎటువంటి అలసత్వాన్ని వహించినా సహించేది లేదన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రతి దరఖాస్తు దారుని సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి వచ్చే సమస్యలను పరిష్కరించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ తనిఖీలో తహశీల్దారు రెడ్డి శేఖర్, సిఎస్‌డిటి ఎన్నికల విభాగం సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పది ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

దాతలను సన్మానిస్తున్న దృశ్యం

అమడగూరు, జూలై 2 ప్రభాతవార్త

అమడగూరు మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ స్కూల్‌లో 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 500 మార్కులు సైన సాధించన విద్యార్థులకు దాత కేఎస్ ఆర్టీసి రిటైర్డ్ డ్రైవర్ ఇ.వెంకటరమణ కుటుంబసభ్యులు గురువారం నగదు ప్రోత్సాహకాలు అందచేశారు. ఇందులో భాగంగా 10వ తరగతి ఫలితాల్లో 523/600 మార్కులతో ప్రతిభ కనబరిచిన ఎస్.సాయిలీలకు మొదటి బహుమతి 5 వేల రూపాయలు, 516 మార్కులతో రెండవ స్థానంలో నిలిచిన కె.నరేష్‌కు 4 వేలు, 508 మార్కులతో తృతీయస్థానంలో నిలిచిన డి.యశ్వంత్‌రాయల్ 3 వేలు, 497 మార్కులతో నాల్గవ స్థానంలో నిలిచిన బి.రేణుకకు వెయ్యి రూపాయల నగదు బహుమతులు అందజేశారు. అనంతరం దాతలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, అనితమ్మ, సూర్యనారాయణరెడ్డి, వేమనారాయణ, నిర్మలమ్మ, శివశంకర్, మునియప్ప, కె.ఖాదర్‌వలి, నర్సా రెడ్డి, రెడ్డప్పరెడ్డి, విషేంద్ర, ఈశ్వరయ్య, రామాంజనేయులు, సాయి, ప్రశాంతి, ఊర్మిళ, జిల్లా పరిషత్ హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో టీడీపి సీనియర్ నాయకుడు మృతి

నారాయణరెడ్డి (ఫైల్‌ఫోటో)

నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

తనకల్లు, జూలై 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని దిగవతోట్లిపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు తోట్లి నారాయణరెడ్డి (50) గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి నిరంతరం ఆ గ్రామ ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ గ్రామానికి చేరుకుని నారాయణరెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు కావడి ప్రవీణ్‌కుమార్, వెంకటేశ్వర్లు, షేక్‌మహబూబ్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

రంగనాయకులు సేవలు మరువలేనివి

రంగనాయకులు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జూన్ 2 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న వాల్మీకి రంగనాయకులు జూన్‌లో పదవీ విరమణ పొందిన సందర్భంగా గురువారము నగరంలోని ఏవి పిఆర్ మినీ ఫంక్షన్ హాల్‌లో పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు, కర్నూలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సురేష్ హాజరై మాట్లాడుతూ..వాల్మీకి రంగనాయకులు తన ఉద్యోగాన్ని ఎంతో బాధ్యతగా నిర్వర్తించి మంచి పేరు తెచ్చుకున్నా రన్నారు. ఆయన పదవీ విరమణ తర్వాత వచ్చే బెన్ఫిట్స్‌ను దేవాలయం నిర్మాణానికి ఖర్చు పెట్టడానికి నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరమైన విషయమని అభినందించారు. ఆయన పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. జూని యర్ అసిస్టెంట్ వాల్మీకి రంగనాయకులు మాట్లాడుతూ... మా అమ్మ చనిపో తే ఆ ఉద్యోగం నాకు ఇచ్చారు. ఆరు సంవత్సరాలు కమాటిగా పనిచేశాను. ఆ తర్వాత జూనియర్ అసిస్టెంట్ గా జిల్లా కార్యాలయానికి బదిలీ అయ్యాను. తన 19 ఏళ్ల ఉద్యోగ సర్వీసులో తనకు ప్రతి ఒక్కరు సహకరించారని, అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రంగనాయకుల దంపతు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయం ఉద్యోగులు, ఎస్టి హాస్టల్స్ వార్డెన్లు, గిరిజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఏ.పి.సి.యస్.సి. గ్రూప్ 2 ప్రిలిమనరీ -2026 పరీక్షలకు ఉచిత శిక్షణ

అనంతపురం న్యూటౌన్, జూలై 2 ప్రభాతవార్త

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, విజయవాడ వారి ఆదేశాల మేరకు ఏ.పి.పి.యస్.సి. గ్రూప్-2 ప్రిలిమనరీ 2026 పరీక్షలకు అర్హులైన ఉమ్మడి అనంతపురము జిల్లాకు చెందిన బి.సి., యస్.సి, యస్.టి.అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ బి.సీ.స్టడీ సర్కిల్, అనంతపురము సంచాలకులు ఖుష్బూ కొఠారి ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 17వ తేదీలోగా ఆంధ్రప్రదేశ్ బి.సీ స్టడీ సర్కిల్, అనంతపురము కార్యాలయములో దరఖాస్తు చేసుకోవలెనని తెలిపారు. మరిన్ని వివరాలకు నేరుగా కార్యాలయములో, ఫోన్ నెంబర్లు 9704204905, 9550250770, 8309006875లో సంప్రదించగలరని అనంతపురము బి.సి. స్టడీ సర్కిల్ సంచాలకులు ఖుష్బూ కొఠారి తెలియజేశారు.

అట్టహాసంగా నూతన ఉపాధి హామీ పథకం వీబీజి రామ్‌జీ ప్రారంభం

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీఓ ఎస్ఆర్‌పీరెడ్డి

ఓబుళదేవరచెరువు, జూలై 2, ప్రభాతవార్త

వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్ నూతన ఉపాధి హామీ పథకం గురువారం మండల వ్యాప్తంగా అధికారులు, కూటమి పార్టీ నాయకులు పాల్గొని అట్టహాసంగా ప్రారంభించారు. ఎంపీడీఓ శివరాంప్రసాద్‌రెడ్డి డుబురువారిపల్లి పంచాయితీలోని కుసుమవారిపల్లిలో చెరువు కాలువ పూడికతీ పనులు ప్రారంభించి పథకం యొక్క ప్రయోజనాలను కూలీలకు వివరించారు. తంగేడుకుంట, ఇనగళూరులో పంచాయితీ ప్రత్యేక అధికారి అంజినప్ప పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు నూతన వీబీజి రామ్‌జీ ఉపాధి పథకం ఆర్థిక వనరుగా ఉంటుందన్నారు. 125 రోజులు పనిదినాలు ఉపాధి కల్పించడం పథకం ఉద్దేశమనా న్నరు. ఉపాధి కూలీలు కోరుకున్న చోట పనికల్పించడం, అన్ని సదుపాయాలు కల్పించడం జరగుతుందన్నారు. జీవనోపాధితో పాటు భూగర్భ జలాలు పెంపు, మొక్కల పెంపకం, కందకాలు, నీటికాలువలు నిర్మించడం వంటి పనులతో స్వయం ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామంతో ఈ పథకం రూపొందించారన్నారు. కూలీలకు వేగవంతంగా బిల్లుల చెల్లింపులు ఉంటాయన్నారు. ఎక్కడా ఎటువంటి అవనీతికి తావులేకుండా సాంకేతతో, పారదర్శకంగా పథకం అమలుపరచేలా రూపొందించడం జరిగిందన్నారు. కనుక ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ మంజుల, ఈసీ షెక్షావలి, టీఏలు లక్ష్మీకర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, ఆంజనేయులు, ఈశ్వర్‌రెడ్డి, సీఓ రాంబాబు, ఎఫ్ఏలు ఉత్తప్ప, అనీల్, రామంజి, రవి, శబరీష్, రమేష్, అక్కులప్ప, రమణ తదితరులు పాల్గొన్నారు.

వాయిదా పడిన వేలం పాట

వేలంపాట నిర్వహిస్తున్న ఆలయ అధికారులు

నల్లచెరువు,జూలై 2, ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ పాలపాటి దీన్నే ఆంజనేయ స్వామి సన్నిధిలో గురువారం నిర్వహించిన వేలంపాట వాయిదా పడినట్లు ఈవో జయ సింహా రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలంలో దేవస్థానం నిర్ణయించిన ధర కన్నా తక్కువ వేలం పాటదారులు పాడడంతో వేలం పాటను వచ్చే గురువారానికి వాయిదా వేయడం జరిగిందని ఆయన తెలిపారు ఈ వేలంపాటలో 2800 కేజీల బియ్యం కు 29 రూపాయలు తో వేలంపాట నిర్వహించారు.మిగతా టెంకాయలు పూల హారాలు, విడుపులకు,పార్కింగ్ తదితర వాటిని వాయిదా వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది. కమిటీ సభ్యులు వేలంపాటదారులు పాల్గొన్నారు.

యం ఎస్ ఎస్ సేవా సంస్థ మృతిని కుటుంబానికి

రూ. 5 వేలుఆర్థికసహాయం

అనంతపురం రూరల్, జులై 02 ప్రభాతవార్త

మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీ పంతుల కాలనీ లో నివసించే ఇస్మాయిల్ అనే వ్యక్తి అనారోగ్యంతో గురువారం మరణించారు. అయన మరణించిన విషయం యం ఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షుడు సాదిక్ వలి కి సమాచారం తెలియగానే తక్షణ ఆర్థిక సహాయం అంత్యక్రియలకు స్థానిక వైయస్సార్సీపి ఎంపీటీసీ మహబూబ్ బీ పార్థివ దేహానికినివాళులు అర్పించి యం ఎస్ ఎస్ సేవా సంస్థ,ఎంపీటీసీ మహబూబ్ బీ చేతుల మీదుగా రూ.5 వేలు నగదు వారి కుటుంబసభ్యులకు అందజేశారు ఎంపీటీసీ మహబూబ్ బీ మాట్లాడుతూఇస్మాయిల్ ది పేద కుటుంబము వారి కుటుంబానికి వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ఆశీస్సులు మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

నూతన కార్యదర్శిని కలిసిన టిడిపి నాయకులు

అనంతపురం రూరల్, జులై 02 ప్రభాతవార్త



నూతన కార్యదర్శికి శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నాయకులు

అనంత రూరల్ మండలం రాచనపల్లి గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా నరేంద్రబాబు బాధ్యతలు చేపట్టడంతో ఆయనను పంచాయతీ టిడిపి నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షుడు బద్దెల మంజునాథ్ యాదవ సాధికార కమిటీ అధ్యక్షుడు బిల్ల నాగరాజు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుల్లెట్ రఫీ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు పుత్త ఎరి స్వామి డీలర్ ఆది కురువ వీరేషు కురుబ వెంకట రాముడు పుత్త

04ATP02.qxd:04ATP02.qxd 03/07/26 10:57 PM Page 1

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని

- కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం, జూలై 2 ప్రభాతవార్త:

తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు, బీజేపీ అధికార ప్రతినిధి జీ. భానుప్రకాష్ రెడ్డి ఆహ్వానం మేరకు తిరుమలలో నిర్వహించిన ఆయన కుమార్తె వైష్ణవి-హర్షవర్ధన్ వివాహ మహోత్సవానికి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్సీ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్, ఎస్సార్సీ మేనేజింగ్ డైరెక్టర్ అమిలినేని యశ్వంత్, ముత్తినేని రాహుల్ ఆదిత్యతో పాటు పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. వివాహ వేడుక అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన కేం ద్ర గనుల శాఖ మంత్రి జీ. కిషన్ రెడ్డిని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బా బు, ఎస్సార్సీ చైర్మన్ ముత్తి నేని రాజగోపాల్, అమిలినేని యశ్వంత్, రాహు ల్ ఆదిత్య మర్యాద పూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ఎస్సార్సీ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్

కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన దృశ్యం

ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత..!

- ప్రజా దర్బార్‌లో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ - స్వగ్రామం పెద్ద కౌకుంట్లలో ప్రజల నుండి అర్జీల స్వీకరణ

సమస్యలపై అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

విద్యార్థిని సమస్యను తెలుసుకొంటున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండలో జూలై 2 ప్రభాతవార్త

ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. గురువారం ఉరవకొండ మండలంలోని తన స్వగ్రామమైన పెద్ద కౌకుంట్ల గ్రామంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజల సమస్యలు తెలుసుకొని అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారానికి అధికారులకు ఫోన్ చేసి ఆదేశాలు జారీ చేశారు. మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రా ష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి కే ంద్రీకరి స్తున్నారన్నారు. ఆయన ఆదేశాలతో ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తూ సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడుతు న్నామని మంత్రి పేర్కొన్నారు.

గ్రామీణ కుటుంబానికి హామీ జి రామ్ జి పథకం.. ఎమ్మెల్యే రాజు

పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంపు..

విబ్ జి రామ్ జి పథకం కార్యక్రమా న్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ జూన్ 2 ప్రభాతవార్త

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం లు గ్రామీణ ప్రజల ఆర్థిక బలోపేతం కోసం ప్రవే శపెట్టిన విప్లవాత్మక నూతన పథకం వి.బి.జి రాంజీఖి (వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గర్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ్) గురువారం మడకశిర మండల పరిధిలోని సి, కొడిగేపల్లి గ్రామంలో సత్యసాయి జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్,ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చేతుల మీదుగా ఘనంగా విబ్ జి రామ్ జి పథకంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతు:దశాబ్దాలుగా ఉన్న మహా త్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మరింత ఆధునికీ రిస్తూ,దాని స్థానంలో కేంద్ర ప్రభుత్వం ఈ సరికొత్త చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని తెలిపారు.నిరుపేద కుటుంబాల సంక్షేమం,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ఈ నూతన చట్టం యొక్క ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పథకం యొక్క ముఖ్య ప్రయోజనాలు పని దినాల పెంపు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి సంవత్సరంలో కల్పించే ఉపాధి పని దినాలను 100 రోజుల నుండి 125 రోజులకు పెంచడం జరిగింది అని అన్నారు. పెరిగిన జీవన ప్రమాణాలకు అనుగుణంగా రోజువారీ కనీస వేతనా న్ని కూడా ప్రభుత్వం గణనీయంగా పెంచింది అని అన్నారు.శాశ్వత ఆస్తుల కల్పన ఈ పథకం ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు శాశ్వత కమ్యూనిటీ ఆస్తుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్న రన్నారు. అర్హులందరికీ లబ్ధి ప్రభు త్వ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా చేరవేసేందుకు అధికా రులు నిరంతరం కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపుని చ్చారు. యువతకు ఉపాధి కల్పిం చడం, సామా జిక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవం తంగా అమలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల సహకార ంతో మరింత జవా బుదారీతనంతో సేవలు అందిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగా కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మీనా రాయణ.ఐదు మండలాల మండల కన్వీనర్లు. సింగల్ బెండు ప్రెసిడెంట్లు. ఎంపీడీవో, సోనీ బాయ్.ఏపీడి, జ్యోతి.విబ్ జి రామ్ జి సిబ్బంది. బిజెపి, జనసేన నాయకులు. ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బలవంతంగాకాకుండా అందరి అంగీకారంతోనే అభివృద్ధి పనులు

- ఆలయ మాడ వీధులు, రోడ్డు విస్తరణపై పుర ప్రముఖులు, స్థానికులతో సమావేశం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

హాజరైన పుర ప్రముఖులు, వివిధ శాఖల అధికారులు

కదిరి, జులై 2 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధిగాంచిన శ్రీమత్ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయ వీధితో పాటు తిరుమడ వీధులు రోడ్డు విస్తరణ విష య ంపై గురువారం ఆలయ ప్రాంగణంలో పుర ప్రముఖులు, స్థాని కులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియో జక వర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, జిల్లా జాయింట్ కలెక్ట ర్లు హాజరయ్యారు. ఈ సంరర్భంగా వారు మాట్లాడుతూ.. తిరు మడ వీధుల్లో నివశిస్తున్న స్థానికులు పుర ప్రముఖులు, అధికా రులు, ప్రజా ప్రతినిధులతో ముఖాముఖి చర్చించి రోడ్డు విస్తరణపై వారి అభిప్రాయాలు, సలహాలు, సూచనలు సేకరించారు. మాడ వీధులు రో డ్డు విస్తరణ పనులు ఎవరి పైన బలవంతంగా రుద్దబోమని, స్థానికుల ఇష్ట ప్రకారం, వారి అంగీ కారంతో అభివృద్ధి పననులు చేపడు తామని అధికా రులు, ప్రజా ప్రతినిధులు స్పష్టం చేశారు. త్వరలోనే మరోసారి అందరితో ప్రత్యేక సమా వేశం ఏర్పాటు చేసి ఎవరికి ఎలాంటి ఇబ్బంది, నష్టం కలగ కుండా సయోధ్య ఫార్ములాను రూపొందిస్తామని వెల్లడించారు. ఆలయ వైభ వాన్ని పెంచేలా మాడ వీధు లను వెడల్పు చేయడంతోపాటు కదిరి పట్టణ సమగ్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వా ములను చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎం ఎస్.పార్థ సారధి, ఆలయ ఈఓ శ్రీనివా స్‌రెడ్డి, ఆర్డిఓ కళావతి, మున్సి పల్ కమిషనర్ విజయ్ కుమార్, డిఎస్‌టి శివనారాయణస్వామి, సీనియర్ న్యాయవాది సుబ్బరాజు గుప్తా, పుర ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ను వేగవంతం చేయాలి

రాజకీయ పార్టీలకు చెందిన బిఎల్ఓలు సహకారం అందించాలి - ఎస్ఐఆర్ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.

ఎస్ ఐ ఆర్ ను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

అనంతపురం రూరల్, జులై 02 ప్రభాతవార్త

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని వేగవంతం చేయా లని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. సమయం తక్కువగా ఉంది.. ఈనెల 14వ తేదీలోపు ఎస్ఐఆర్ కార్యక్రమంనుతప్పకుండా పూర్తి చేయా లన్నారు.అనంతపురంరూరల్,మండలంఏ.నారాయణపురం పంచా యతీలో ఉన్న పోలింగ్ స్టేషన్ నెంబర్.10 (తపోవనం, శివాలయం వెనుక) పరిధిలో గురువారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు ఎన్యు మరేషన్ ఫారాల పంపిణీ, తిరిగి తీసుకోవడాన్ని యా దృచ్ఛికం (ర్యాండమ్)గా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఇందులో బిఎల్ఓ, బిఎ ల్ఏలు, ఓటర్లతో జిల్లాకలెక్టర్,మాట్లాడారు. ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారా లపంపిణీఎలాచేస్తున్నారు,

ఎలా పూర్తి చేస్తున్నారు, అందరికీ ఫారాలు అందా యా, తదితర వివరాల ను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ పైఅవగాహనకల్పించాల న్నారు. ఎన్యుమరేషన్ ఫారాలను ఓటర్లు ఎదురుగా కూర్చుని నింపాలన్నారు. డిఆర్డి ఏ సిబ్బంది తోపాటు వివిధ శాఖల ప్రభుత్వ సిబ్బంది కూడా అందుబాటులో ఉన్నారని, వారిని కూడా పిలిపించుకుని ఎస్ఐఆర్చేపట్టా లన్నారు. బిఎల్ఓలతో పాటు ఇతర శాఖలకు చెందిన ఇద్దరు, ముగ్గురు సిబ్బ ందిని వినియోగించుకునేలా ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. సచివాలయం లో బిఎల్ఓ విధులు అప్పగిం చిన వారిని మినహా ఇతర సిబ్బందిని బిఎల్ ఓలకు అటాచ్ చేయాలని, నగరంలో మెప్మా, టౌన్ ప్లానింగ్ సిబ్బందిని నియమించేలా ప్రోసిడింగ్స్ ఇవ్వాలని ఫోన్ ద్వారా నగర పాలక సంస్థ కమిషనర్‌ను జిల్లాకలెక్టర్ ఆదేశించారు. కంట్రోల్ రూ మ్ పెట్టి బిఎల్ఓ లతో పాటు ఇతర శాఖల సిబ్బంది సర్ కార్యక్రమంలో వెళు తున్నా రా లేదా అనే దానిపై పర్య వేక్షణ చేస్తూ ప్రతిరోజూ అటెండెన్స్ తీసుకోవాల న్నా రు. గుర్తింపు పొందిన రాజకీ య పార్టీలకు చెందిన బిఎల్ ఏలు సహకారం అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడై తే ఓటర్లకు ఎన్యుమేషన్ ఫారాలు అం దలేదో వారికి ఫారాలను అందించేలా సంబంధిత బిఎల్ఓలతో పక్కనున్న బిఎల్ఓలను టైఅప్ చేయించాలన్నారు. సూపర్వైజర్ పరిధిలో 10 పోలింగ్ స్టేషన్లు ఉం డగా, వారి పరిధిలో అందరు బిఎల్ఓలు వచ్చారా అనేది చూసు కోవాల న్నారు. ఎస్ఐఆర్‌ను వేగంగా చేపట్టాలన్నారు. పూరించిన ఈ ఎఫ్ ఫారాలను కలెక్షన్ మరియుఎప్పటిక ప్పుడు డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఇన్చార్జ్ తహసిల్దార్ డి.రాజ, సూపర్వైజర్ సాయికిరణ్, బిఎల్ఓ సాయి రాంరెడ్డి, టిడిపి బిఎల్ఏ అక్షిత, వైఎస్ఆర్సిపి బిఎల్ఏ వెంకటరామిరెడ్డి, ఆర్ఐ తేజ, తదితరులు పాల్గొన్నారు.

కొండమనాయుని పాళ్యంలో విబి జిరామ్‌జి పథకం పనులను ప్రారంభించిన ఎంపి బికె, ఎమ్మెల్యే కందికుంట

విబిజిరామ్‌జి కరపత్రాలను విడుదల చేస్తున్న ఎంపి, ఎమ్మెల్యే

కదిరి, జులై 2 ప్రభాతవార్త

కదిరి రూరల్ మండలంలోని కొండమనాయుని పల్లి గ్రామంలో గురు వారం వికసిత్ భారత్ రోజ్‌గార్ అండ్ అజీవికామిషన్ పథకం పనులను ఘన ంగా ప్రారంభించారు. కార్యక్రమానికి హిందూపురం పార్లమెంట్ సభ్య లు బికె.పార్థసారధి, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వికసిత్ భారత్ రోజ్‌గార్ అండ్ అజీవికామిషన్ పథకంలో కేంద్ర ప్రభు త్వం 100 రోజుల నుంచి అదనంగా 25 రోజులపాటు పెంచడంతో నూతన ంగా తెచ్చిన పాలసీ పేద ప్రజలకు, రైతులకు ఎంతో మేలు చేసే విధంగా ఉందన్నారు.

ప్రతి ఒక్కరు అధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేపట్టి వేతనాలు పొందాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకంలో గత రెండు సంవత్స రాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు సారథ్య ంలో దేశంలోనే మూడవ స్థాన ంలో నిలవడం జరిగిందన్నారు. ఎవరూ వలసలు పనులు పోకుండా విబి జి రామ్‌జి పను లను సద్వినియోగం చేసు కోవాలని వారు కోరారు. కార్య క్రమంలో వివిధ శాఖల అధికా రులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంకితభావంతో నే గుర్తింపు - డి ఐ పి ఆర్ ఓ బాలకొండయ్య

- బత్తల ఆంజనేయులు కు ఘనంగా ఆత్మీయ సత్కారం

జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల అధికారి బాలకొండయ్యను సత్కరిస్తున్న దృశ్యం

అనంతపురం, జూలై 2, (ప్రభాతవార్త బ్యూరో)

విధి నిర్వహణలో అంకిత భావంతో శాఖపరమైన విధులు నిర్వర్తించే ప్రతి ఉద్యోగికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల అధికారి బాలకొండయ్య తెలిపారు. గురువారం జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో జూనియర్ సహాయకులుగా బత్తల ఆంజనేయులు వివిధ హోదాల్లో సుదీర్ఘ కాలంగా పనిచేసి గత రెండు రోజుల ముందు పదవి విరమణ చేసిన సందర్భాన్ని పున స్కరించుకొని సమాచార శాఖ అధికారులు, ఉద్యోగ సిబ్బంది ఆధ్వర్య ంలో ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా డిఐపిఆర్ఓ బాల కొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి కి పదవి విరమణ అనేది సహజమని ప్రభుత్వ సర్వీస్ కాలంలో ఆయా శాఖలకు సేవలు అందించిన విధి నిర్వహణ పనులే వారికి తగిన గుర్తింపు స్థాయికి తీసుకెళ్తాయని పేర్కొ న్నారు. విధుల్లో నిబద్ధత, అంకిత భావంతో పనిచేసే ఉద్యోగులకు సమాజ ంలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు. పదవి విరమణ చేసిన ఆంజనే యులు సమాచార శాఖకు అందించిన సేవలు ప్రశంసనీ యమైన వని, సమ య పాలనతో శాఖపరమైన సేవలు అందించి ఈ శాఖ అభివృద్ధికి తనవంతు గా వృత్తిపరమైన సేవలు అందించినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యక్రమాలకు, మీడియా సమన్వయ సేవలు అందిం చడంలో ఆయన ఎంతో బాధ్యతగా కీలక పాత్ర వహిం చారని పేర్కొన్నారు. సహ ఉద్యోగు లతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అధికారులకు, సిబ్బందికి సహక రించా రని పేర్కొన్నారు. అనంతరం పదవి విరమణ చేసిన ఆంజ నేయు లుకు ఆత్మీయ సత్కారం చేసి ఘనంగా పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ ఎ పి ఆర్ ఓ ఫక్రు ద్దీన్, సీనియర్ అసిస్టెంట్ ప్రభావతి, టైపి స్టులు సుహా సిని ,దామోదర్ రెడ్డి అసిస్టెంట్ చాంద్ భాషా, కార్యాలయపు సిబ్బంది కోటప్ప, కిరణ్, కమల్, రాజారావు, భాస్కర్ కాసిం, అమ్మని, శైలజ, గంగా, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర 2047 రాష్ట్ర స్థాయి సదస్సులో వర్చువల్‌గా పాల్గొన్న జిల్లా కలెక్టర్

స్వర్ణాంధ్ర 2047 వర్చువల్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

శ్రీ సత్య సాయి జిల్లా, జూలై 2, ప్రభాతవార్త ప్రతినిధి

స్వర్ణాంధ్ర 2047 ఎకనామిక్ ఇంటెలిజెన్స్ ఆఫ్ గవర్నెన్స్ అంశంపై గురువారం తిరుపతిలో ప్రారంభమైన రెండు రోజుల రాష్ట్ర స్థాయి కెపాసిటీ బిల్డింగ్ సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ము ఖ్య అతిథిగా హాజరవగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఆర్డీఓ సువర్ణతో పాటు జిల్లా అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ , ఆర్థిక లక్ష్యాల సాధనకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉంది ముఖ్యమంత్రి సూచనల మేరకు శ్రీ సత్యసాయి జిల్లాలో నిర్దేశిత ఆర్థిక లక్ష్యాల సాధన, తలసరి ఆదాయం పెంపు, క్షేత్రస్థాయి వరకు జీఎస్డీపీ గణన ప్రక్రియను సమ ర్థ వంతంగా అమలు చేసేందుకు జిల్లా యం త్రాంగం పూర్తి స్థాయి లో కృషి చేస్తుందని తెలిపారు.ఈ వర్చువల్ సదస్సు లో జిల్లా కల ెక్టర్‌తో పాటు, సిపిఓ విజయ్ కుమార్, ఆర్డీ ఓ సువర్ణ, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపనకు మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి విరాళం

విరాళం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, జూన్ 2 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని బుక్కరాయ సముద్రం మండలంలో చెరువు కట్టపై ఏర్పాటు చేయనున్న 24 అడుగుల శ్రీ షిర్డిసాయిబాబా నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం శింగనమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి దంపతులు తమవంతు సహకారంగా రూ.1,30,116/- రూపాయలు ఆలయ నిర్వాహకులకు అందజేశారు. గురు వారం జిల్లా కేంద్రంలోని తమ నివాసంలో ఆలయ అధ్యక్షులు సుబ్ర హ్మణ్య ం, గౌరవాధ్యక్షులు విజయ్‌నాథ్‌కు మాజీ ఎమ్మెల్యే జొన్నలగ్డ పద్మావతి, వైఎస్ఆర్సిపి యూత్ నాయకులు ఆలూరు ఎరిస్వామిరెడ్డి విరాళా న్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఆధ్యాత్మిక కార్యక్ర మం విజయవంతం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, మాజీ ఎమ్మెల్యే దంపతులకు కృతజ్ఞతలు తెలియ జేస్తూ వారి ఉదార సహకారం 24 అడుగుల శ్రీషిర్డి సాయిబాబా నూతన విగ్రహ నిర్మాణం ప్రతిష్టాపన కార్యక్రమం ఆలయ అభివృద్ధికి ఎంతో దోహద పడుతుందన్నారు.

విబిజి రాంజీ పథకంలో రాష్ట్ర కూలీలకు అన్యాయం

- త్రిబులింజన్ పథకం నేతల న్యాయం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి తలారి రంగయ్య

అనంతపురం సిటీ, జులై 2 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం, గతంలో ఉన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపా ధిహామీ పథకంను సంస్కరణల పేరిట విబిజి రాంజీ పేరిట మార్పు చేసిం దని పథకం ద్వారా రాష్ట్రంలో రైతులు, కూలీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని మాజీ ఎంపి తలారి రంగయ్య విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో ఆయన గురువారం విలేకర్లతో మాట్లాడుతూ.. ఉపాధిహామీ పథకం అంటేనే అనంతపురం జిల్లా గుర్తుకు వస్తుందన్నారు. పథకం పేరు గతంలో పలికేందుకు కూడా సౌలభ్యంగా ఉండేదని, నూతనంగా తీసుకొచ్చిన విబిజి రాంజీ పథకం పేరు పలకడం కూడా కష్టమే కాకుండా పథకం ద్వారా నార్త్-సౌత్ రాష్ట్రాలలో కూలీల చెల్లింపుల్లో కూడా ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. సౌత్‌లో కూడా తమిళనాడు, ఇతర రాష్ట్రాల కంటే ఆంధ్ర ప్రదేశ ్‌లో మరింత వ్యత్యాసం కనపడుతోందన్నారు. తద్వారా కూలీలకు చెల్లించే నగదులో భారీగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్రంలో త్రిబుల్ ఇంజిన్ సర్కార్ నడుస్తోందని, టిడిపి, బిజెపి, జనసేన నేతలు దీనిని సరిదిద్ది కూలీలకు మెరుగైన కష్టానికి తగ్గ ఫలితాలని అందించాలన్నారు. ప్రశ్నిస్తా నని పార్టీ పెట్టిన పవ న్ కళ్యాన్ తన శాఖలోనే జరుగుతున్న లోటుపాట్లను గమనించాలని ఆయన సూచి ంచారు. నిత్యావసర ధర లు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థి తుల్లో కూలీలకు కూలీ ధరలు పెంచే దిశగా చర్యలు తీసుకో వాలని ఆయన సూచించారు. అదే విధంగా ప్రశ్న రావణ్ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నిస్తే ఓర్వలేక అక్రమ అరెస్టు చేశారని ఆయన ఆరోపించారు. పవన్ కళ్యాణ్ ఒక్కడికే ప్రశ్నించే హక్కు కాదని, ప్రజా గొంతుకగా ప్రశ్నించే గుంతును అడ్డుకునే ప్రయత్నం ఆపాలని ఆయన సూచిం చారు. సమావేశంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

గ్రామీణ పేదల అభ్యున్నతికి ముందడుగు

- కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడుయాదవ్

పథకంను ప్రారంభిస్తున్న దృశ్యం

గుత్తి, జూలై 2 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను మరింతగా విస్తరించి గ్రామీణ పేదల అభ్యున్నతికి విబిజిరామ్‌జీ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడుయాదవ్ పేర్కొన్నారు. మండల ంలోని అబ్బేదొడ్డి గ్రామంలో గురువారం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి, నైపుణ్య అభివృద్ధికి, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు.కూలీలకు పని దినాలను 125కు పెంచడం వలన గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ చెరువుల పునరుద్ధరణ, వ్యవసాయ అనుబంధ పనులకు మరింతగా తోడ్పాటు అవుతుందన్నారు.

గ్రామాల ఆర్థిక వ్య వస్థ మరింత బలోపేతం అవు తుందని ఆయన పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో ఎంపి డిఓ ప్రభాకర్, మాజీ సర్పంచు బాల నాగిరెడ్డి, టిడిపి నాయకు లు నరేంద్రచౌదరి, ఆదినా రాయణ, సుధాకర్ నాయు డు, సుంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.